3299

శ్రీమన్నారాయణుండీ మహిమాతిశయంబున దళ్లైదలం
... గర్భుడై మాధవ జనార్దన
వాసుదేవ ... నంతాది నామంబుల విలసిల్లు శ్రీ
మద్భక్తపరాయణుని మహిమాభివర్ణింప చతుర్ముఖ పంచ
ముఖ షణ్ముఖ దశశతముఖులకైనసాధ్యంబుగాని నాబోటి
కించిజ్ఞునకా భగవన్నామామృతపూరము గోచరంబాయెనను
భక్తవత్సలుని ప్రతిమనుజుండును సదాకాలమును నిశ్చలత్వ
మున ప్రార్థించుటవలన చిరకాల సౌఖ్యములొనగూడునని
పెక్కుపురాణంబులు బలుకుటచే నాశక్తి కొలంది అష్టోత్తర
శతకందంబులచే స్తుతించి కృష్ణార్పితం బొనర్చినాడ. పరమ
భాగవతోత్తములు పుత్ర వాత్సల్యంబున నాయందనూనా
నుగ్రహముంచి ఇందుతప్పులున్నయెడ ఒప్పులుగా సవరించి
పఠియింప జేయుదురుగాత.

ఇట్లు విన్నవించు వివిధ విబుధవిధే
యుడు బలభద్రపాత్రుని వెంకట
సుబ్బయ్య.
గుంటూరు తాలూకా నడింపాలెం
శివారు చినకొండ్రుపాడు నివాసు
డు,—

31-8-1918 సం॥
పరీధావి నామ సం॥
ఫాల్గుణ బ ౧౦
మంగళవారము.

గుంటూరుతాలూకా నడింపాలెం శివారు
చినకొండ్రుపాడు నివాసియగు
కొంపభోగి భూషణరావుగారు ఇట్లు వ్రాయుచున్నారు.

చ॥ వరబలభద్రపాత్రుని సువంశజ వేం
కటసుబ్బయాఖ్యస
ద్వరచితకందరాజియిది ద్రుష్టిగ గాం
చితిభక్తిముక్తిసం
భరితముదీని నేరయిన వ్రాసిన విన్న
సభక్తపోషుడా
హరికరుణామయుండొసగునంచి
తవాంఛితసంచయంబులన్ ॥ 2-4-18॥

గుంటూరుతాలూకా ఫిరంగిపురనివాసులగు రేవూడి
పిచ్చయ్యగారు ఇట్లువ్రాయుచున్నారు.

ఉ॥ క్ష్మాతలినేకప్రాసమున కందకదంబు
ను వ్రాయబూనమీ
కేతగువావ్వారే మునుప్పకే సరిగాప్చ
భవత్పితాదురే
రీతిని సూహ సూచిరావించిప్రతంబా
వదించభారమా
హాతవకీర్తి సజ్జనహృదబ్జములన్
వికసింపజేయదే
ప్రీతియొనర్చ వామదిక్ వేంకటసుబ్బ
యవేయు నేటికిన్ । 18-5-18॥

*** శ్రీ ర స్తు ***

# శ్రీకోనేట్పురగోపాలశతకము.

౧ శ్రీకాంతావల్లభహరి
ర కేందువినిర్జితాస్య । రక్షితలోకా
శ్రీకంజోదరకేశవ
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

౨ శ్రీకాళీపూజితపద
లోకోత్తమవాసుదేవ । లోకస్తుత్యా
నాకోర్వ్యాదిద్భుతంఘ్రీ
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

౩ యోగాద్యాదులెఱుంగను
నీకరుణఁజెప్పుచుంటి నిర్గుణరూపా

యాకృతిరంజిలజేయుము
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

4 యేకంబగుప్రాసలుగల
యాకందములందమనుచు । యేజెప్పగవా
ల్మీకాదికవులదలచితి
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

5 యాకబ్బమురసయుక్తము
శేషన్ననునీదుభక్తి । కేకొరతవడకఁ
నాకుగలశక్తినుడివితి
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

6 ప్రాకటతురగావంశసు
ధాకరుడున్నృసింహనాము । డచ్చొత్తింపఁ
యాకృతినీకియబూనితి
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

7 శ్రీకరుడలోకగురుడవు
కాకాసురవరదశౌరి । కారణకర్తా
పాకారినిరక్షించిన
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

8 ఆకర్ణప్రహ్లాదులనతు
లాకర్ణించగనాబ్రోచి । తనకీర్తినిఁగా
సాకిననమ్మగవచ్చును
శ్రీకోనేట్వరనివాస । శ్రీగోపాలా॥

9 శ్రీకోమలాంగిరుక్మిణి
నైకొనుమునిపావనంపు । గాజనికడుఘై
రాక్షక్రుతిరుక్మిణిబడసిన
శ్రీకోనేట్వరనివాస । శ్రీగోపాలా॥

10 ఆక్రూరుడజామిళుడు
సాకినసుతునీదుపేర । చెయ్యనబిలువఁగ
చేకొనిమోక్షమొసంగవె
శ్రీకోనేట్వరనివాస । శ్రీగోపాలా॥

11 భీకరసంసారాటవి
లోకష్టములందుచుంటి । లోకేశ్వరదే
వాకిరవగుతెరవొసగుము
శ్రీకోనేట్వరనివాస । శ్రీగోపాలా।

12 నాకోరికలీడేర్చుము
కాకోదరశయనశౌరి । కౌస్తుభధారీ

ఆకొన్న జనులబ్రోచెడి
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

13 లోకంబులబుట్టించను
లోకంబులబెనుపదుఃకప । లోకపతివినీ
వేకృపరతింపుమునను
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

14 భీకరవిషకుచయుతయగు
నాకోమలిపాలుగ్రోలి । యాపూతనటుకా
శ్రీకగమగుపదవిచ్చిన
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

15 ఏకోనారాయణనీ
యాకారముజూపుమనుచు । యాధ్రువుడడుగగా
వేకొక్కదీర్చితిదా
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

16 శ్రీకరుడవునీవుండగ
నాకేమిభయంబువివర । నందునిపుత్రా
నీకపుమ్రొక్కుముదమున
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

17 ఓకమలాక్ష దయానిధి
పాకలుషము లెల్లఁదోలు । సరస్వగరూపా
నాకాధిపాదివందిత
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

18 నీకన్న భక్తపోషకు
డాకన్నుఁదుడువ డెందు । నహిధారుణియం
దేకమలోదరకృపగను
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

19 సాకల్యమునఁ బసాక్షివి
లోకోద్ధారుడవు సకల । లోకములందుఁ
దేకుడవని నీవె లెద్దు
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

20 పాకముగలపాయసదధి
శాకంబులు నారికేళశర్కరములతో
నీకగురుచి నీతావము
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

21 ఓకృష్ణాయనిద్రౌపది
మూకలిడఁగఁ సతిమయముగు । కోకలనిచ్చే

ఆకరణిగావుమంటివిని
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

22 ఓకంజాననసరహారి
గోకంజోద్భవునిజనక । యోగీంద్రా
యోకంజాప్తకులేశ్వర
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

23 ఓకేశవదామోదర
రాకాసులదునిమితౌర । రాజీవాక్షా
నాకనివాసులబ్రోచిన
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

24 నీమహిమన్యయుశబరియు
యేకానకలిడిరోదెల్పు । హేజగధీశా
నాకోరతదీర్చిబ్రోవుము
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

25 నీకర్ణములకునామొర
సాకల్యముగవినపడదద । సన్నుతచరణా
నాకదిదెలుపుమువినిరౌద
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

26 శాకముపపాకములుదిని
పీకనుపాంచాలిశబరి । విదురులనెపుడున్
సాకినది మేటియాశమా
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

27 ఏకానుకలనుగొనకను
సాకటఘునకీర్తిగాదె । సకలేశ్వరచా
మీకరమకుటోజ్జ్వలశిర
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

28 లోకములోలంచముదిను
ఆకరినునిఅధికుడందు రాయుదుమీ
చేకొనిరక్షింపుముత్వర
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

29 ఏకాతపత్రముగభువి
సాకెడుదొరనన్నుబ్రోవ । జాలవెహరినా
చీకడచిబ్రోవరాదా
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

30 శ్రీకరుడవుభక్తావన
శ్రీకరుడవువరదశౌరి । క్షితిలోనరయన్

నాకీవెదిక్కురాహరి
శ్రీకోనేట్పూరనివాస । శ్రీగోపాలా॥

31 ఏకానుక నీకివ్వను
నాకేమియులేదో గాంచు । నరసఖవరదా
నాకొసగుము కైవల్యము
శ్రీకోనేట్పూరనివాస । శ్రీగోపాలా॥

32 నాకర్మవశమువలననె
నీకునుదయలేకపోయె । నిర్మలరూపా
నీకృపగనుఁజేనాటికో
శ్రీకోనేట్పూరనివాస । శ్రీగోపాలా॥

33 ఏకరణియుఁడుఁ ద్భక్తికి
యాకరినము వీడిగాచి । శ్రీశరమేశా
ఆకరణినన్నుఁ గావుము
శ్రీకోనేట్పూరనివాస । శ్రీగోపాలా॥

34 నీకోమలముఖకమలము
నీకోమలకరయుగంబు । నీచరణంబుల్
నాకెపుడుఁ జూడఁజేతువో
శ్రీకోనేట్పూరనివాస । శ్రీగోపాలా॥

35 లోకారాధ్యుడనుచు మునుల
నీకారాధనమొనర్తు । నిఁజెలిదోఁక్షా
నీకుసమగ్రతలేదా
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

36 అకుంఠేంద్రము నైగల
నీకరుణయొకింతజూపు । నీరజనాభా
నీకన్న యశముతగ్గనె
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

37 నాకున్న తప్పులన్నియు
నాకన్నిక జేయతరమె । నందకుమారా
యోకన్న తండ్రిగావర
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

38 నీకన్న దైవమెవ్వరు
నీకున్న గుణంబులెన్న । నేరికితరమా
నాకున్న గాసిదీర్పుము
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

39 నీకెన్నో పనులుగలవు
నేకోరినపనియదొకటె । నేర్పునవినుమీ

యాకార్యమోతుమిడుటయె
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

40 ఓకోమలాంగశ్రీధర
నాపన్నవిపత్తులణపు । నగధరత్వరగా
కాపున్నదెల్పుమేగద
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

41 నాకన్నతల్లిభార్గవి
నేకల్లలుదెల్పనీదు । యీర్ష్యమసంతుజ
చేకొనివేగమెబ్రోవుము
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

42 శ్రీకరనవభ్రోవరబు
ణ్యాకరలక్ష్మీశచిత్ర । అహాస్తోత్రా
లోకాలోకపవిత్రా
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

43 ఈకనులగాంచువస్తువు
లీకర్మలుగృధ్ధమునుచు । నిలజనులెల్లఙ్
నీకథలునుడువరప్పుడు
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

44 ఈకాంతలీసుతాదులు
యీకోర్కెలుయీసుఖంబు । లీభ్రమలెల్లన్
నీకరుణకనాశదెలిసుడు
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

45 నాకన్నతల్లిడివీవే
నాకన్నభయంబడంప । నాధుడవీవే
కాకున్నగతియికెవ్వరు
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

46 ఓకనకచేలబంగరు
చేకోరిణభూషణములు । చెందబడఁగతిన్
మాకిడుమునలరకోర్కెలు
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా।

47 ఈకాయమెచటనేస్థల
మేకాననముదకమందొ । యెచటనోగూలున్
నేకానజాలనేలుము
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా।

48 మాకున్నెమరులుగలరని
వ్యాకులములువీడిజనులు । హర్షముతోడన్

నీకథలునువినువకుందురు
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

49 ఏకర్మలెన్ని జేసిన
నీకర్పణజేయునదియే । నిర్మలసుఖమౌ
గాకనిఃమానివర్త్యలు
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

50 నాకాయము స్థిరముగద
యేకలుషములంటనీక । నేలుముకృపతో
కోకలునన్నొదకమిడి
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

51 ఆపలురాలగజేసెద
వాపలుదిగిరించిసునుఫ । లామలురిం౦ కా
పోకలనేకముజేతువు
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

52 నీకునుహితులహితులులే
రీకలియుగమందువసెద । రీమహింజనముక్
నీకరుణజూపునాపై
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

53 ఈశామరులుయిలాకామరిపు
లీకాంతాగ్ధాదులన్ని । హితకరమానా
నీకథలేమోదంబులు
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా ॥

54 నీకాదియుంతుదమధ్యము
లేకానగవలెనటన్న । నిసుమంతైనన్
ఆకరముగాదుననహాని
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా ॥

55 ఈకాలములీగిరులను
యాకరులనుయినుడుశశియు । యింద్రాదిమునుల్
యాకాంతులెల్లనీవె
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా ॥

56 నేకనకకశిపుసుతుడనె
నీకరుణామృతమువడయు । నిర్జితదనుజా
నీకడకుజేర్చుమయ్యా
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా ॥

57 లోకోపకారశ్రీపతి
నీకృపనుత్తములపైన । నెఱిగలుగుగదా

యీకపటుగావరా దా
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా ॥

58 ఈకలిమాయను జిక్కితి
యేకపటము చేతనీవు । యేలవుతండ్రీ
లోకులువలదని తెలిపిర
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా ॥

59 నాకలిమిబలిమినీవె
నాకగ్రజనకుడవునీవె । నాప్రియగురుడా
నాకనుగుమాతభార్గవి
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా ॥

60 నీకాను మొందినామది
నీకారణరూపువెల్ల । నిశ్చలమతితో
నేకానజాలదెల్పుము
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా ॥

61 ఈకార్యముల స్థిరముల
నేకారణమెఱిగియుంటివి । నీజనముల్ బల్
శోకింతురుమృతియన్నను
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా ॥

62 గోపులమాపులమందగ
నీకనుగోవర్ధనాద్రి । వ్రేతలు మెచ్చఁగ
కేలఁగనిల్పితివాశౌరి
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

63 నీకీర్తిస్తుతు లెప్పుడు
నాకాధారముటుంచు । నమ్మితికృష్ణా
నాకాదరులులేరునీవే
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

64 ఏకలుషాగ్నులనైనను
నీకరుణామృతమువలన । నీఱైపోవుఁగ
నాకలుషమేలపోవదు
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

65 ఈకలియుగమునలేవా
నాకనులకుగానరావ । నందకుమారా
నీకనుగుపాసవాసుడ
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

66 నాకుఁగబువ్వయుపుట్టము
లేకున్ననుమెచ్చువార । లీధరగలరా

యీశున్న విడతు నానిపు
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

67 సాకరముపరులకొగ్గట
లేపండనునితరులడూగ । లేదనకుండఁగ
నాకిడఁగాదావరముల
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

68 నాకీజన్మంబిమ్మని
నేకోటననిక్వలేదు । నీకై నీవే
నాకిడితివిదరిచేర్పుము
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

69 ఓకైటభజిద్లోకము
లేకార్ణవమైనవేళ । యింపుతోమ
ర్యాళునపరిలించితివాటు
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

70 శోకములాప్రిమ్రుకల్లధ
హాకామకోధములను । సణచదరంబా
యీకాయంబుస్థిరంబా
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

71 ఏకరణిఁగొల్వవలెనో
యేకరణిఁదలంపవలెను । యెప్పుడేలెదవో
నాకిపుడెదెల్పికదలుము
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా ।

72 ఈశుంభినిభరమూనిన
నీకునువనులోఁ జుచుటకును । నీతియుఁగాదా
చీకులుదోలుము చెచ్చెర
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా ॥

73 నాకాగతమాన్పకున్నను
నీకీర్తియునిల్వదికను । నీరదకాయా
యేకడఁకుజనినవచ్చెద
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా ॥

74 నీకమలచరణసేవయు
నాకానందంబొనర్చు । నాపాపములం
బోకార్చుమనుచు వేడితి
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా ॥

75 పాకారినుతపదాంబుజ
యీకనుసృష్టిచగ్య । లీయద్భుతముల్

నాకుస్వర్గాపవర్గమా
శ్రీకోనేట్వురనివాస । శ్రీగోపాలా॥
76 భీకరకరిపై భేరిడి
నీకీర్తిని నెల్లదిశలు । నిండెడుధ్వనితో
యీకలియుగమునసాటెద
శ్రీకోనేట్వురనివాస । శ్రీగోపాలా॥
77 నీకర్మలిహితుగానను
జేకొనినను శత్రుడేవడు । జితదైత్యేంద్రా
నీకేలూతయొసంగుము
శ్రీకోనేట్వురనివాస । శ్రీగోపాలా॥
78 నేకల్మషమార్జించితి
నీకిదితగదనుచుదెల్పి । నీఛతెరవులఁ
పోకుండఁజేయుతండ్రీ
శ్రీకోనేట్వురనివాస । శ్రీగోపాలా॥
79 నాకజ్ఞానమునాశయు
లేకున్నను పాపవార్ధి । లీదగజాలఁ
జేకొనిదయచేయుము త్వర
శ్రీకోనేట్వురనివాస । శ్రీగోపాలా॥

80. లోకంబంతయునీవై
నాకుఁ గనరావిదేమి । నాదుష్కృతమో
నీకుసమానంబెవరిల
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

81 మీకరుణలేదనాకై
మీకెప్పుడును మ్రొక్కులిడితి । మీకేమరుండఁగా
శ్రీకమలార్చితమృదుపద
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

82 నీకునుసరకుకభీష్టుల
పైకలిగినకరుణలోన । పాతకరైనా
నాకాసగులోకవందిత
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

83 శ్రీకమలవాసియురమున
నేకదుముదమునను దాల్చు । నిర్మలరూపుఁగా
కాడగలనై నజూపుము
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

84 శ్రీకాంతాదినతులతో
యేకీభావమున నుండి । యేమరకనునీ

లోకములనవుడేర్పుమునను
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా ॥

85 నాకపుడుఁ నీదుసన్నిధి
నేకమతిఁ గనిఁ స్మరించు । యేకీభావం
బేకొంతికడతేర్పుము
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా ॥

86 నాకాయువుగలదినముల
లోకాంతరతలుమాన్పుమయ్య । లోకేశతుదన్
నాకొసగుముసాయుజ్యము
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా ॥

87 నేకరములొగ్గి వేడితి
యీకలిదోషములునన్ను । యిలవలఁగొనియున్
నాకంపముడుపుదైవము
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా ॥

88 నీపన్ జాలియులేదా
నాకష్టముదీర్పరాద । నాతోవాదా
నీకీర్తిపృథయకాదా
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా ॥

89 శ్రీకరకాండను బెంచఁగ
నాకసమిలగాఁగమిలను । యణువుగఁ జేయన్
నీకే జెల్లును నృకేసరి
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

90 నీకరుణగలుగువారికి
వ్యాకులములు లేవుపార్థు । డాసైంధవునిన్
బోకార్చిప్రతినబడయఁడే
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

91 నీకథలుయేమఱైనను
నీకథలువగనుపగను । నీతినినైనన్
యేకలుపడన్న శుభమగు
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

92 ఏకోనసంటివయ్యా
యీకలుషముదోలవయ్యా । యీతరినయ్యా
నీకేసందియమయ్యా
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

93 నీకామరుచాపుశ్శృతులను
గైకొనినదురాత్ముద్రుంచి । క్రమ్మరవానిన్

లోకేశునకు నొసంగిన
శ్రీకోనేట్వరనివాస । శ్రీగోపాలా॥

94 ఏకార్ణవముజలనిధిలో
సానుధరపుభారమూని । నమృతముపిత్రిదశ
నాకనివాసులకొసగను
శ్రీకోనేట్వరనివాస । శ్రీగోపాలా॥

95 ఈకాశ్యపిరక్షించుట
కేకిటిరూపముధరించి । కేరుమదితిజాక్ష
భీకరరవమునగూల్చిన
శ్రీకోనేట్వరనివాస । శ్రీగోపాలా॥

96 నీకింకరునిన్ బ్రోచుట
కై కంబమునందునృహరి । నై త్రిదశులకున్
శోకభయాదులుమాన్పిన
శ్రీకోనేట్వరనివాస । శ్రీగోపాలా॥

97 నాకేశునిననుజుడవై
లోకంబునజనులుచూడ । లోభివిధమునన్
నాకేశునిడిపువేషిన
శ్రీకోనేట్వరనివాస । శ్రీగోపాలా॥

98 భీకరముగయిరువదియొక
తూపులద్రుంచితివిప్రుల । ఘూర్జటియజ్ఞనా
గాకజమదగ్నిరామా
శ్రీగోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

99 ఓకమలాప్తాన్వయతిల
కాకౌశికుయాగరక్షు । డా తాటకనా
మాకౌసల్యకుమారా
శ్రీగోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

100 ఓకామపాలమాలధర
యాకౌశికయాప్రయాగ । యాత్రలకేగుడఁగా
వీకఁగాజనుబలరామా
శ్రీగోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

101 ఓకరుణానిధిరారా
శ్రీకరబౌద్ధావతార । చిన్మయకారా
నీకారుణ్యమొసంగర
శ్రీగోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

102 శ్రీకలికిరూపమునయిల
లోకలుషులప్రూపుమాపి । లోకము వెల్లన్
నీకాయమందునిల్పిన
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

103 ఈకందములనుపరమును
నీకివ్వగ చెప్పినాడ । నీలశరీరా
నీకంఠమందుదాల్చుము
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

104 ఈకందపద్యచయమును
వీకన్వినుజదువువారిమము । విశ్వజనంబుల్
యేకొరతలేకనుందురు
శ్రీకోనేట్పురనివాస । శ్రీగోపాలా॥

105 శ్రీకరముయినపరీధా
వీకదమాసమునకృష్ణ । వీతుదశమికిజా

నీకరుణానుముగియించితి
శ్రీశో నేట్పురనివాస । శ్రీగోపాలా॥

106 ఈశుముదాప్తుడురవియును
యీకాశ్యపినందుఁవరకు । యీశతకంబున్
లోకములవెలుగదయగను
శ్రీశో నేట్పురనివాస । శ్రీగోపాలా॥

107 సాకుబలభద్రపాత్రుని
శ్రీకృష్ణయసుబ్బమాంబ । జ్యేష్ఠసుమారున్
వేకృపవేంకటసుబ్బయ
శ్రీశో నేట్పురనివాస । శ్రీగోపాలా ॥

108 నీకొసగదనీరా జన
మోకమలేశుణముకుంద । రోజగధీశా
హైకొనుమిదెజయకారతి
శ్రీశో నేట్పురనివాస । శ్రీగోపాలా ॥

## 38. శ్రీ కోటేశ్వర గోపాలశతకము.

ఇది శ్రీవేణుగోపాల కరుణాకటాక్షలబ్ధ శ్రీమత్కౌండిన్య
సగోత్ర పవిత్ర రామచంద్రాభిఖ్య పౌత్ర కృష్ణయామా
త్యపుత్ర వివిధవిబుధవిధేయ బలభద్రపాత్రుని
వేంకటసుబ్బరాయాభిధేయ ప్రణీతంబు
యైన శ్రీకోటేశ్వర
గోపాలశతకము
సంపూర్ణము.

శ్రీ కృష్ణార్పణమస్తు.